సూర్యాపేటలో కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్‌కుమార్

వేదికపై కేటీఆర్‌తో ముచ్చటిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నకిరేకల్ : కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వేచి ఉన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఘన స్వాగతం

నకిరేకల్, మార్చి 20 : సూర్యాపేటలో జరుగనున్న జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నకిరేకల్ పట్టణంలోని బైపాస్ వద్ద పద్మానగర్ జంక్షన్‌లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి బొకేలు అందించారు. కేటీఆర్‌ను చూడగానే కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా జై కేసీఆర్..జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యకర్తలకు, నాయకులకు అభివాదం చేస్తూ కేటీఆర్ సూర్యాపేటకు బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, నాయకులు పెండెం సదానందం, నోముల కేశవరాజు, దైద పరమేశం, యానాల లింగారెడ్డి, చేతన్, వీరయ్య, కృష్ణకాంత్ పాల్గొన్నారు.


సూర్యాపేటలో కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్


కేటీఆర్‌ను శాలువాతో సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : సూర్యాపేటకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నార్కట్‌పల్లి శివారులోని వివేరా హోటల్ వద్ద మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్‌కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు ఉన్నారు.


కేటీఆర్‌ను సత్కరిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు దూదిమెట్ల బాలరాజుయాదవ్, తిప్పన విజయసింహారెడ్డి

నార్కట్‌పల్లిలో కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన రవీంద్రకుమార్, నాయకులు

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి

చందంపేట(దేవరకొండ), మార్చి 20 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు శాలువాతో సన్మానించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బొడ్డు గోపాల్ ఉన్నారు.

శాలిగౌరారం : సూర్యాపేటకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు.

పదో తరగతి మూల్యాంకన వేతనం ఇవ్వాలని నిరసన

డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

రామగిరి, మార్చి 20 : గతేడాది (2024) లో పదో తరగతి మూల్యాంకనం చేసిన రెమ్యూనరేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం డీఈఓ కార్యాలయం ఎదుట టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, గతేడాది మూల్యాంకనం చేసిన డబ్బులే ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదని మండి పడ్డారు. సంవత్సర కాలంగా ఉపాధ్యాయులు వేతనం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు పెండింగ్ రెమ్యూనరేషన్ చెల్లించాలని లేదంటే రేపు జరుగబోయే మూల్యాంకన విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ నెల 21 నుంచి జరిగే పరీక్షల్లో నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు ఇన్విజిలేషన్ విధులు కేటాయించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ల వెంకటేశం, నాయకులు నర్రా శేఖర్‌రెడ్డి, నలపరాజు వెంకన్న, గేర నరసింహ, వేదశ్రీ, మాధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా బడ్జెట్

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ/రామగిరి, మార్చి 20: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించటంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఆలోచనతోనే అందిరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను రూపొందించినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రూ.200కోట్లు వెచ్చించి ఇంటిగ్రేటెడ్ స్కూ ల్స్ నిర్మాణం చేస్తున్నామని, వచ్చే నెలలో టెండర్లు నిర్వహిస్తామన్నారు. ఈ డిసెంబర్ నాటికి బ్రాహ్మణ వెల్లెంల పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం నల్లగొండలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రూ.కోటి ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను గురువారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, కశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారాజు, గోనా రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి

రామగిరి, మార్చి 20: ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారంతో పూర్తయ్యాయి. చివరి పరీక్ష రాసిన అనంతరం విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్ద తమ స్నేహితులతో కలిసి ఉత్సహంగా సెల్ఫీలు దిగారు. ఇప్పటికే సంస్కృతం పేపర్ మూల్యాంకనం ప్రారంభంకాగా మిగిలిన సబ్జెక్టులు మూల్యాంకనం బోర్డు ఆదేశాలతో త్వరలో ప్రారంభిస్తామని డీఐఈఓ దస్రూనాయక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి గాయాలు

నార్కట్‌పల్లి, మార్చి 20 : రోడ్డు ప్రమాదంలో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి రవిశంకర్‌కు గాయాలయ్యాయి. గురువారం ఉదయం ఆయన విధులకు హాజరయ్యేందుకు నల్లగొండ నుంచి ఎల్లారెడ్డిగూడెం బైక్‌పై వస్తుండగా ఎంజీయూ వద్ద గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఆయనను నల్లగొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రవిశంకర్‌ను మండల ప్రత్యేకాధికారి చరిత, ఎంపీడీఓ ఉమేశ్ పరామర్శించారు.

పుస్తకావిష్కరణ

చిట్యాల, మార్చి 20 : మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన కవి రావిరాల బుచ్చయ్య రాసిన చైతన్య బావుటా, విముక్తి పథంలో గ్రంథాలను గురువారం హైదరాబాద్‌లోని మౌలాలి రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కుకుడాల గోవర్ధన్, ఎదుల్ల అంజిరెడ్డి, పెరుమాళ్ల ఆనంద్, వట్టిమర్తి ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు

రామగిరి, మార్చి 20 : పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రంలోకి 5 నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో 9.35 గంటల వరకు అనుమతిస్తారు. ఈ పరీక్షల్లో అడిషనల్ షీట్స్ కాకుండా 24, 12 పేజీలతో కూడిన బుక్‌లెట్స్‌ను ఇస్తారని, ప్రశ్న పత్రంపై క్యూఆర్ కోడ్‌తో పాటు ఒక సీరియల్ నంబర్‌ను ప్రతి పేజీ పైన ముద్రించారని విద్యా శాఖ అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను అందుబాటులో ఉంచారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలను ఉంచి వాటి నిఘాలోనే పరీక్ష ప్రశ్న పత్రాల ఓపెన్, ప్యాకింగ్ చేస్తారు.

జిల్లాలో 105 పరీక్ష కేంద్రాలు

జిల్లా వ్యాప్తంగా 18,666 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతుండగా వారి కోసం 105 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల పర్యవేక్షణకు సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందాలతో సర్వం సిద్ధం చేసినట్లు డీఈఓ భిక్షపతి తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఫ్యాన్లు, తాగునీరు, వైద్య సదుపాయం వంటివి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

'పది' విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి: డీఈఓ

రామగిరి, మార్చి 20: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని డీఈఓ భిక్షపతి సూచించారు. జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ గురువారం నల్లగొండ పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయంలో ట్రస్మా ఆధ్వర్యంలో 'ఆశీర్వాద పూజ' నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పరీక్ష హాల్‌టికెట్లను అందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా ఖ్యాతి చాటాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కోడి శ్రీనివాస్, జీవీ రావు, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, న్యూస్ పాఠశాల వ్యవహర్త గంట్ల అనంతరెడ్డి, అల్లు బెల్లి తిరుమల్‌రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

మిర్యాలగూడటౌన్, మార్చి 20: డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండడంతో పాటు సమాజం నుంచి వాటిని తరిమికొట్టేందుకు యువత కృషి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ కోరారు. భగత్‌సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని కోరుతూ 2కే రన్ నిర్వహించారు.

ప్రజా సమస్యలను మండలిలో ప్రస్తావిస్తా

● ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నెల్లికంటి సత్యంను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

రామగిరి/దేవరకొండ, మార్చి 20: ప్రజల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలి సారిగా గురువారం నల్లగొండకు వచ్చిన ఆయనను సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, స్థానికులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. దేవరకొండలో ఎమ్మెల్యే బాలూనాయక్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజా గొంతుకగా పని చేస్తూ ప్రజల హక్కుల సాధనకు పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దే శ్రీనివాస్, టీడీపీ నాయకుడు ఎల్వి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, గుర్రం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నిడమనూరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

● చైర్మన్ అంకతి సత్యం

సమావేశంలో పాల్గొన్న చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, మార్చి 20 : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలక వర్గం సమన్వయంతో కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. గురువారం మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలకు, డీఈఈ నల్లగొండ అభివృద్ధి పనుల అంచనాలను కార్యవర్గం ఆమోదించింది. సమావేశంలో వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి తోట చందర్‌రావు, డైరెక్టర్లు మన్నెం శంకర్, సపావత్ శ్రీను, మెండె వెంకటేశ్వర్లు, రేపాల మధుసూదన్, బెలిదె అశోక్ పాల్గొన్నారు.

సాగర్ డ్యాం వద్ద ప్రమాదాలు జరుగకుండా చర్యలు

● ఎన్నెస్పీ సీఈ అజయ్‌కుమార్

నందికొండ, మార్చి 20 : నాగార్జునసాగర్ డ్యాంపై అగ్ని ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపడతామని ఎన్నెస్పీ సీఈ అజయ్ కుమార్ అన్నారు. నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం ప్రారంభంలో నుంచి దృశ్య కేంద్రం వరకు బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన విద్యుత్ వైర్లు, సీసీ కెమెరాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్యూట్ వల్లే ఎర్త్ డ్యాంపైన ఎండుగడ్డి అంటుకొని అగ్ని ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంతో జరిగిన నష్టంపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎన్నెస్పీ ఎస్ఈ శ్రీధర్ రావు, ఈఈ మల్లికార్జునరావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాస్‌రావు, అధికారులు ఉన్నారు.

విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మిర్యాలగూడ, మార్చి 20: పట్టణంలోని శివాలయంలో మిర్యాలగూడ అర్చక పురోహిత సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని వైదిక బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుదె లక్ష్మీనర్సయ్య శర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ ఆఫీషియల్, ప్రొఫెషనల్స్ జిల్లా అధ్యక్షుడు రాయప్రోలు మురళీమోహన్‌శర్మ, ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు పైడిమర్రి ప్రసాద్‌శర్మ, వినాయక సేవా సమితి అధ్యక్షుడు కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, వెంకట రమణరావు, శ్రీనివాస్‌శర్మ, పులి కృష్ణమూర్తి, రాధాకృష్ణశర్మ, ఉమాశర్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు

నేను అనగా నవీన్ కుమార్ రెడ్డి పైళ్ళ, S/o. పైళ్ళ రాంరెడ్డి, వయస్సు:37 సంవత్సరాలు, R/o.H.No.3-28, గ్రా.సుంకిశాల, మం॥వలిగొండ, జిల్లా॥ యాదాద్రి భువనగిరి వాసిని నేను నా యొక్క పేరును పైళ్ళ నవీన్ రెడ్డి గా మార్చుకోవడమైనది గమనించగలరు.

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-330663-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | కోదాడ : 9182777630 | భువనగిరి : 9182777638 | తుంగతుర్తి : 9182777638

దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

నల్లగొండ సిటీ, మార్చి20 : దొంగతనం కేసులో నిందితుడిని గురువారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు టూటౌన్ సీఐ రాఘవరావు తెలిపారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దామరచర్ల మండలం వాడపల్లి గాంధీనగర్‌కు చెందిన బత్తుల విజయ్‌చందర్ డిగ్రీ వరకు చదివి ప్రైవేట్ కళాశాలలో ట్యూటర్‌గా చేసేవాడు. తాగుడుకు బానిసై భార్యా ఇద్దరు పిల్లలను పట్టించుకోక పోవడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దాంతో చోరీలకు అలవాటు పడ్డాడు. 2016లో వాడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ చోరీ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ నెల 16న నల్లగొండ సమీపంలోని చర్లపల్లిలోని మనోరమ టౌన్‌షిప్‌లో రాత్రిన 11 గంటలకు తాళం వేసి ఉన్న అనంతుల ప్రవీణ్ కుమార్ ఇంట్లోకి ప్రవేశించి మూడు తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశాడు. అనంతరం చర్లపల్లిలోని గుండ్లపల్లి సంతోశ్ ఇంట్లోకి వెళ్లి 2 తులాల బంగారు ఆభరణాలు, 20 వేలు చోరీ చేశాడు. సంతోశ్ స్కూటీ తాళం తీసుకుని దానిపై వాడపల్లి వెళ్లాడు. దొంగిలించిన సొత్తును హైదరాబాద్‌లో అమ్మేందుకు వెళ్తున్న విజయ్‌చందర్‌ను గురువారం ఉదయం చర్లపల్లి సమీంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ సైదాబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ కింద అత్యాధునిక మార్కెట్

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ, మార్చి 20: మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లై ఓవర్ కింద అత్యాధునిక మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తాసీల్దార్ హరి బాబు, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఎంపీడీఓ శేషగిరిశర్మతో కలిసి ఎమ్మెల్యే ఫ్లైఓవర్ కింద ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ నుంచి హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్డులో ట్రాఫిక్ అధికమైందన్నారు. వీధి వ్యాపారులు, తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో విద్యుత్ అధికారులు, రైస్‌మిల్లర్లతో సమావేశమై మిల్లులకు విద్యుత్ సమస్య పరిష్కారంపై చర్చించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నకిరేకల్, మార్చి 20 :మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన జిల్లా వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు(జడ్పీహెచ్ఎస్ నకిరేకల్ 1986-87 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు) గురువారం వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు. పూర్వ విద్యార్థులు సూదిని శ్రీనివాస్‌రెడ్డి, రావిరాల అశోక్, కొండ కాటమయ్య, మిరియాల రమేశ్, కె.రవి కుమార్, ఎం.శ్రీను పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ

శాలిగౌరారం, మార్చి 20 : ఉపాధిహామీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి సూచించారు. గురువారం మండలంలోని పెర్కకొండారం గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా రైతులు సాగుచేసిన మునగ, నిమ్మతోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఈసీ వెంకటాచారి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

విద్యార్థినులకు కంటి పరీక్షలు

చిట్యాల, మార్చి 20 : మండలంలోని గుండ్రాంపల్లి, వెల్మినేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీం ఆధ్వర్యంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి అద్దాలను పంపిణీ చేశారు. వైద్యాధికారులు జి.గాయత్రి, కె.శ్రీనివాసులు, ఫార్మసిస్ట్ రజిత, ఏఎన్ఎం కవిత, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన యూత్ ఫెస్టివల్

రామగిరి, మార్చి 20: నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ స్థాయి శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి 51 మంది విద్యార్థులు హాజరుకాగా 10 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, జలసాధన సమితి వ్యవస్థాపకుడు దుశ్చర్ల సత్యనారాయణ, ఎన్జీ ప్రిన్సిపాల్ ఉపేందర్ పాల్గొన్నారు.

డైట్‌లో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి 25న ఇంటర్వ్యూలు

రామగిరి, మార్చి 20: నల్లగొండలోని డైట్ కళాశాలలో ఆరోగ్య, వ్యాయామ విద్య, దృశ్య కళలు, ప్రదర్శన కళలు సబ్జెక్టులకు అతిథి అధ్యాపకుల ఎంపిక కోసం ఈ నెల 25న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఈఓ భిక్షపతి, డైట్ ప్రిన్సిపాల్ నర్సింహ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అర్హులై అభ్యర్థులు పూర్తి బయోడేటా, పాస్‌పోర్ట్ ఫొటోలతోపాటు విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని 25న ఉదయం 11గ